## A.Y:2025-26:

1. **Event Name: SANKRANTHI SAMBARALU**
   **Description:**
   **Circular:**
   **Photos:**














ABN ఆంధ్రజ్యోతి

# సంప్రదాయబద్ధంగా సంక్రాంతి సంబరాలు

**ఉంగుటూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) :** భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచి, రైతుల జీవనవిధానంతో ముడిపడివున్న సంక్రాంతి వంటి పండుగలకు యువత ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం వుందని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. శనివారం స్థానిక కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్‌తో కలిసి చైర్మన్ రామబ్రహ్మం భోగిమంటలు వెలిగించి వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**కానూరు:** కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీలో శనివారం సంక్రాంతి సంబరాలు-2026 అంబరాన్ని అంటాయి. వర్సిటీ ప్రాంగణం పల్లె సౌందర్యాన్ని తలపించింది. ఆధునిక విద్యాబోధనతోపాటు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో నిర్వహించిన వేడుకలు అచ్చతెలుగు పల్లెటూరి వాతావరణాన్ని తలపించాయి. తెల్లవారుజామునే పవిత్రమైన భోగి మంటలతో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వర్సిటీ వీసీ పి. వెంకటేశ్వరరావు, ప్రో. వీసీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ ఎం. రవిచంద్‌తోపాటు పలువురు ఫ్యాకల్టీ సభ్యులు, ఉద్యోగులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో సందడిచేశారు. వర్సిటీ అధికారులు ఎడ్లబండిపై క్యాంప్‌లో తిరిగారు.

**గన్నవరం :** సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమే సంక్రాంతి అని కరస్పాండెంట్ షేక్ ఇమాం అన్నారు. మండలంలోని ముస్తాబాద నవభారత్ హైస్కూల్ నందు శనివారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దస్తులను ధరించి సందడి చేశారు. హరిదాసులు, బొమ్మల కొలువులు, చెరుకు గడలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ జాకీరా సుల్తానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**హనుమాన్‌జంక్షన్:** మానవత జంక్షన్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక కాకాని కల్యాణ మండపం ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో అధిక సంఖ్య మహిళలు పాల్గొని విభిన్న రీతుల్లో రంగవల్లులు తీర్చిదిద్దారు. కార్యక్రమాన్ని మానవత జంక్షన్ శాఖ సభ్యులు జేవీవీ. సత్యనారాయణ, నారగాని కొండలరావు, బానాల నరసింహారావు,పీవీ చలం, గంటా సత్యనారాయణ, వేగిరెడ్డి సూర్యనారాయణ, వడ్డి రాజేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు. స్థానిక నేతలు చలమలశెట్టి రమేష్‌బాబు, సుంకర సుభాష్ చంద్రబోస్, కొల్లి వెంకట్రావు ముగ్గులను పరిశీలించారు.

**హనుమాన్‌జంక్షన్‌రూరల్ :** తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలను, వాటిలోని విజ్ఞానాన్ని విద్యార్థులకు తెలియజేయడమే సంక్రాంతి సంబరాలు ఉద్దేశమని ప్రిన్సిపాల్ యదునందన అన్నారు. వేలేరు జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులతో కలిసి శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ బొడ్డపాటి ఆదినారాయణ, శాంతిశ్రీ పర్యవేక్షణలో సంప్రదాయక దుస్తుల్లో ఆడపిల్లలు నృత్యాలతో నవోదయ విద్యాలయ ఆవరణలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి, నటరాజ్, నాగయ్య, నరేష్ పాల్గొన్నారు.

ఉషారామాలో భోగిమంటలు గొబ్బెమ్మల చుట్టూ సంప్రదాయ నృత్యం చేస్తున్న విద్యార్థినులు ..
సంప్రదాయ దుస్తులతో సంక్రాంతి వేడుకల్లో గంగిరెద్దులతో వర్సిటీ వీసీ ప్రో. వీసీ, రిజిస్ట్రార్, పలువురు అధ్యాపకులు

జవహర్ నవోదయలో.. ముస్తాబాద నవభారత్‌లో

11/01/2026 | Krishna | Page : 9
Source : https://epaper.andhrajyothy.com

2. **Event Name: UR FEST 2026**
   **Description:**
   **Circular:**

   **Photos:**




ఉషా రామ